క్లుప్తంగా

మెరుగైన వైద్య సేవలు అందించాలి



దాచేపల్లి: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రవి అన్నారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పీహెచ్‌సీలో వైద్య సేవలు పెంచాలన్నారు. ఈ పరిశీలనలో జిల్లా గణాంక అధికారి నీలకంఠేశ్వరరావు, సీహెచ్‌వో హర్షవర్ధన్, డాక్టర్లు సుచరిత, అమూల్య, మధు ఉన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో సీసీ కెమెరాలు



మాచర్ల రూరల్: కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లలో, ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్ఐ కుర్రా రాజశేఖర్ తెలిపారు. బుధవారం మండలంలోని రాయవరం, జమ్మలమడక, కంభంపాడు గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించి పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రతి గ్రామంలో పోలీసుల ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, పోలింగ్ రోజున 144సెక్షన్ అమలులో ఉంటుందని, గ్రామాల్లో ఎవరైనా అసాంఘీక కార్యక్రమాలు, రెచ్చగొట్టే వంటి చర్యలకు పాల్పడ్డా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

హోం ఓటింగ్ నిర్వహించిన ఆర్ఓ



మాచర్ల రూరల్: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పోలింగ్ కేంద్రాలకు చేరుకోలేని, నడవలేని వృద్ధులకు, వికలాంగులకు హోం ఓటింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్, నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. శ్యాం ప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని కంభంపాడు, మల్లవరం, పట్టణంలోని పలు వార్డులలో ఆయన హోం ఓటింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించి మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం నూతన ఎన్నికల ప్రక్రియలో భాగంగా హోం ఓటింగ్‌ను ఏర్పాటు చేసిందని, ఓటు వేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి ఇరు పార్టీల అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించామని, ఈ ఓటింగ్ ప్రక్రియకు పరిశీలకులు బూరె సర్వేశన్, నరేంద్రలు విచ్చేసి ఓటింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాధరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్ శర్మ, షేక్ బాషా తదితరులున్నారు.

రెంటచింతలలో 65.2 మి.మీ వర్షం



రెంటచింతల: వాతావరణంలో ఏర్పడిన మార్పు కారణంగా రెంటచింతల మండలంలో మంగళవారం రాత్రి 65.2 మి.మీ భారీ వర్షం కురిసింది. పెనుగాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన అకాల వర్షంతో అరటి పంట నేలకూలడంతో తీవ్ర నష్టం జరిగిందని బాధిత రైతులు వాపోయారు. కొన్ని రోజులుగా రెంటచింతలలో 46 నుంచి 47 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదుకావడంతో అల్లాడిపోయిన గ్రామస్తులు ఈ అకాలవర్షంతో వాతావరణం చల్లబడటంతో సేదతీరారు. బుధవారం గ్రామంలో 39.4 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత, 26.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.

వైఎస్సార్‌సీపీలో భారీ చేరికలు

– వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి

మాచర్ల రూరల్: అట్టడుగు వర్గాల అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పరిపాలన సాగించిన జగనన్నకు మరోసారి అండగా నిలిచి సంక్షేమ ప్రభుత్వాన్ని ఏర్పరచుకుందామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి, భైరవునిపాడు గ్రామాలకు చెందిన 35 కుటుంబాల వారు టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఓరుగంటి జయపాల్‌రెడ్డి తదితరులున్నారు.

అతివలే జగనన్నకు అండ

ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో మహిళల ఓట్లు కీలకం కానున్నాయి. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన అక్కచెల్లెమ్మలు తమ ఓటు ద్వారా తీర్పు ఇవ్వనున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల ఓటర్ల తుది జాబితాలో పురుషుల కంటే స్త్రీలు అధికంగా ఉన్నారు. గత ఏడాది అక్టోబర్‌లో ప్రారంభించిన మార్పులు, చేర్పులు, తొలగింపు అనంతరం నియోజక వర్గ ఓటర్ల జాబితాలో జాబితాలో 2,62,518 ఓటర్లు ఉండగా అందులో మహిళలు 133743, పురుషులు 128630 ఉన్నారు. ఎన్నికల తుది జాబితా ప్రకారం పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. నియోజక వర్గంలో వీరిదే పై చేయిగా ఉంది.

- ఓటర్ల జాబితాలో మహిళలే అధికం
- మొత్తం ఓటర్లు 2,62,518
- మహిళలు 133743, పురుషులు 128630
- నియోజక వర్గంలో మహిళల ఓట్లే కీలకం



ఆసరా చెక్కుల పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే (ఫైల్ ఫొటో)

మాచర్ల రూరల్ : ఇంటికి దీపం ఇల్లాలు అనే నినాదం నిజమవుతోంది. మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పథకాల లబ్దిని మహిళల ఖాతాలలోకి నేరుగా (డిబిటి) జమ చేయడం ద్వారా ఆయా పథకాల నిధులను మహిళలు నూరు శాతం సద్వినియోగం చేసుకున్నారు. పథకాల ద్వారా అందుతున్న లబ్ధితో ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన తరువాత మహిళలను ఆర్థికంగా, అటు రాజకీయంగా సమాజంలో గౌరవ ప్రదమైన స్థాయిలో నిలబెడుతున్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిని మహిళల ఖాతాలలో జమ చేస్తోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితిని మహిళలే సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ఆర్థిక నిపుణులు చెప్పుకునే మాటలకనుగుణంగా ప్రభుత్వ పథకాల లబ్ధిని నేరుగా వారి ఖాతాల్లో వేస్తుండడంతో పథకాల వల్ల సింహభాగం వారికే మేలు జరుగుతోంది. విద్యార్థుల తల్లిదండ్రుల కోసం అమ్మ ఒడి, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, విదేశీ విద్య వంటి ప్రోత్సాహక సొమ్మును తల్లుల ఖాతాలో జమ చేస్తున్నారు.

స్వయం సంఘాలతో ఆర్థికాభివృద్ధి : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాల గ్రూపులకు మేలు జరిగేలా వైఎస్సార్ సున్నా వడ్డీ రాయితీ, వైఎస్సార్



ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు (ఫైల్ ఫొటో)

చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి సంక్షేమ పథకాల లబ్ధిని క్రమం తప్పకుండా అందిస్తున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు సకాలంలో ఇవ్వడం, స్త్రీ నిధి ద్వారా ఇప్పించడంతో ఆయా సంఘాలు, సంఘంలోని మహిళలు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారు. వీరు చిన్న చిన్న దుకాణాలు, కిరాణా షాపులు, చీరల అమ్మకాలు, తడి, పొడి పిండిమర, కారం మిషన్ వంటివి వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా బలవంతులవుతున్నారు. అంతేకాకుండా పచ్చళ్ళ తయారీ, వడియాలు, అప్పడాలు, మత్స్య ఉత్పత్తులు, మగ్గాల ద్వారా తయారైన నేత చీరలను విక్రయిస్తున్నారు. అందుకు అవసరమైన సాయాన్ని ప్రభుత్వం వివిధ రకాలుగా అందించడమే కాకుండా సున్నావడ్డీ రాయితీ, రుణ మాఫీ ద్వారా సొమ్ము అందచేస్తోంద. ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాలకే కాకుండా ఓసీల్లోనూ కాపులకు కాపు నేస్తం, అగ్రవర్ణాల్లోని పేదలకు ఈబీసీ వంటి పథకాలను అమలు చేస్తోంది. అంతేకాకుండా ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ, వాటి రిజిస్ట్రేషన్లు, టిడ్కో ఇళ్ళు, చివరికి రేషన్ కార్డులు సైతం ఇంటి యజమాని పైనే ఇస్తున్నారు. సీఎం జగన్ సంక్షేమ పథకాల్లోనే కాకుండా మహిళలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి రాజకీయంగా వారి ఉన్నత స్థానానికి బాటలు వేశారని, మరోసారి అధికారంలోకి జగన్ రావాలని అనుకుంటున్నారు. వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఆసరా, సున్నా వడ్డీ పథకాలు కొనసాగిస్తానని సీఎం జగన్ మోహన్‌రెడ్డి చెప్పడంతో మళ్ళీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలని పలువురు మహిళలు కోరుకుంటున్నారు.

జగనన్నతోనే పేద ప్రజలకు మేలు

ఏపీ నెడ్‌క్యాప్ డైరెక్టర్ చిన్నపురెడ్డి

రెంటచింతల: ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని ఏపీ నెడ్‌క్యాప్ డైరెక్టర్ కొత్తా చిన్నపురెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన రెంటచింతలలో ఆయన పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యేగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, ఎంపీగా పి. అనిల్‌కుమార్ యాదవ్‌ని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా కన్వీనర్ మోర్తల ఉమ, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కొమ్మారెడ్డి సతీష్‌రెడ్డి, పార్టీ నాయకులు ఏరువ విజయరెడ్డి, తుమ్మా ఇన్నారెడ్డి, గుజ్జుల సైదారెడ్డి, కొమ్మారెడ్డి మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పాలిసెట్ ఫలితాల్లో విద్యార్థిని ప్రతిభ



షేక్ రఫీమా ఫర్విన్

పిడుగురాళ్ల: పాలిసెట్–2024 ఎంట్రన్స్ ఫలితాల్లో శ్రీ శారద కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారని కోచింగ్ సెంటర్ నిర్వాహకులు బి. శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. పిడుగురాళ్ల పట్టణానికి చెందిన షేక్ రఫీమా ఫర్విన్ రాష్ట్రస్థాయిలో 299 ర్యాంక్ సాధించి పిడుగురాళ్ల పట్టణానికి టాపర్‌గా నిలిచింది. అంతేకాక తమ కోచింగ్ సెంటర్ నుంచి 5మంది విద్యార్థులు 1000 లోపు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. షేక్ రఫీమా పర్మిన్ స్కాలర్ స్కూల్‌లో 10వ తరగతిలో 589 మార్కులు సాధించింది. ర్యాంక్ సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

పోలీసు సిబ్బంది కవాతు

మాచర్ల: పట్టణంలో బుధవారం అర్బన్ సీఐ శరత్‌బాబు ఆధ్వర్యంలో స్పెషల్ పోలీసు సిబ్బంది స్థానిక పోలీసు స్టేషన్ నుంచి రింగు రోడ్డు వరకు కవాతు నిర్వహించారు. ఓటర్లంతా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ మైకు ద్వారా ప్రచారం చేస్తూ ముందుకు సాగారు. ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారమే వ్యవహరించాలన్నారు. అనవసరంగా ఘర్షణలు, వివాదాలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గురజాల డీఎస్పీ పల్లపురాజు ఆధ్వర్యంలో ఆయా సీఐలు, ఎస్ఐలు కవాతు నిర్వహించారు. దాదాపు 200ల మంది సిబ్బంది పాల్గొన్నారు.

ఊపందుకున్న వైఎస్సార్‌సీపీ ప్రచారం

ప్రచార పర్వం

దాచేపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. నగర పంచాయతీతో పాటు గ్రామాల్లో బుధవారం నేతలు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, యార్డు మాజీ చైర్మన్ గొట్టిముక్కల పెదహనిమిరెడ్డి, ఎంపీపీ కందుల జాను, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, సొసైటి అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌భాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పీఆర్కే ఘన విజయం సాధించడం ఖాయం

దుర్గి: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్ ఘన విజయం సాధించడం ఖాయమని పీఆర్కే మాతృమూర్తి రాములమ్మ, సోదరి జవ్వాజి నాగమణి అన్నారు. బుధవారం మండలంలోని ఆత్మకూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొబ్బా నాగిరెడ్డి, కన్వీనర్ బొబ్బా సీతారామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొత్తా వరహాలరెడ్డి, అడపాల అంబారావు, కసిరెడ్డి శాంతిరెడ్డి, రవికాంత్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ పి శివకేశవరెడ్డి, యరబోతుల సత్యనారాయణ, చవ్వా బాలస్వామిరెడ్డి, వెంకటరెడ్డి, అడపాల శివయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేద్దాం

మాచర్ల: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైఎస్సార్‌సీపీ తరఫున రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతు నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని జయంతి నగర్‌లో బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ రాష్ట్ర నాయకులు సభావత్ రవినాయక్, మూడావత్ బాలోజి నాయక్, కేశా నాయక్, రమావత్ మాద్యా నాయక్, కేతావత్ శ్రీను నాయక్, వెంకటేశ్వర్లు, ఎం అంజనీకుమార్ నాయక్, ఎం స్వతంత్ర నాయక్, బి రామునాయక్‌తో పాటు పలువురు ఇంటింటికీ కరపత్రాలు ఇచ్చి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

మళ్లీ జగనన్నే రావాలి

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలో మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా వస్తాడని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ప్రచార ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిలో వైఎస్సార్‌సీపీ పట్టణ యూత్ అధ్యక్షులు మందా సుధీర్, నియోజకవర్గ యువజన నాయకులు గొట్టిముక్కల పవన్‌రెడ్డి, కో ఆప్షన్ అధ్యక్షులు శెట్టుపల్లి పూర్ణ ఆధ్వర్యంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. జగనన్న అందించిన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ అందాయని, ప్రతి ఒక్కరూ 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మార్కెట్ యార్డు డైరెక్టర్ చల్లగుండ్ల స్వామి, మరియబాబు, ప్రేమ, ఇల్లూరి వెంకయ్య, జంగాల బాబు, సాగర్, వలీమ్, జానిమేస్త్రీ పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



శ్రీనివాసపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న దృశ్యం



శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



ఎన్నికల ప్రచారంలో సభావత్ రవినాయక్



ఆత్మకూరులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న పీఆర్కే కుటుంబ సభ్యులు



ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ముత్యాలంపాడులో 18 మంది వలంటీర్లు రాజీనామా

దాచేపల్లి: మండలంలోని ముత్యాలంపాడులో 18మంది వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. వలంటీర్ వ్యవస్థపై టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేసి అవమానించడాన్ని జీర్ణించుకోలేని వలంటీర్లు ముకుమ్మడిగా రాజీనామాలు చేసి సంబంధిత అధికారులు అందజేశారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసేందుకు శక్తివంచనలేకుండా పని చేస్తామని, గ్రామ గ్రామాన పర్యటించి జగనన్న పథకాల గురించి ప్రజలకు వివరిస్తామని వారు చెప్పారు.



ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు కొత్తేమీ కాదు

వైఎస్సార్‌సీపీ గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల రూరల్: అధికారం వచ్చేంత వరకు చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ మోసపూరిత మాటలు చెబుతారని, అధికారం రాగానే ప్రజల నమ్మకాన్ని నిలువునా పాతరేస్తాడని వైఎస్సార్‌సీపీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కరపాలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు 2014లో రుణమాఫీ , ఇంటికో ఉద్యోగం, డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని అందరిని నమ్మించి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. ఇదే గ్రామంలో గత ప్రభుత్వంలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్లు వేస్తే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే రూ. 3.30 కోట్లతో సీసీ రోడ్లు వేశామని, రూ. 80 లక్షలతో ఇంటింటికి మంచినీటిని అందించబోతున్నామన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాసు మహేష్‌రెడ్డి

ముస్లిం రిజర్వేషన్ తీసివేస్తామనడం దారుణం

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: దివంగత వైఎస్సార్ మైనారిటీలకు కల్పించిన 4 శాతం రిజర్వేషన్ తీసివేస్తామని బీజేపీ నాయకులు ప్రకటించడం దారుణమని, కూటమికి ఓటుతో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని ఎనిమిదవ వార్డు ఇస్లాంపేట, కోటప్పకొండరోడ్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు ఇచ్చిన రిజర్వేషన్‌ను తొలగిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురంధేశ్వరి చెబుతున్నారని, తొలగించే అధికారం వారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఆ పార్టీతో కలిసి ఎన్నికల్లో పోటీచేస్తున్న టీడీపీ, జనసేనలకు తగిన బుద్ధిచెప్పాలన్నారు. టీడీపీకి ఓటు వేస్తే బీజేపీకీ ఓటువేసినట్లేనని అన్నారు. కార్యక్రమంలో బీసీ రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు, మాజీ కౌన్సిలర్ షేక్ సత్తార్, నాయకులు డాక్టర్ జహీర్‌అబ్బాస్, షేక్ కరిముల్లా, షేక్ ఖాజా, సయ్యద్ ఫాతిమా, సయ్యద్ పెద్దఖాజా, షేక్ మహబూబుబాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచార రథంపై ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందాలి

పల్నాడు జిల్లా డీ ఎం అండ్ హెచ్‌వో డాక్టర్ బి.రవికుమార్

పిడుగురాళ్ల: పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ప్రజలందరికి పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని పల్నాడు జిల్లా డీ ఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ బి. రవికుమార్ తెలిపారు. పట్టణంలోని సంజీవ రెడ్డి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పట్టణ ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది పనితీరును రోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందికి వైద్య సేవల పట్ల పలు సూచనలు, సలహాలు అందచేశారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది క్రమంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు కావాల్సిన మందులు కానీ, వైద్య సేవల్లో ఎవరు రాజీ పడకుండా స్నేహభావంతో వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలోని సౌకర్యాలకు సంబంధించి కొన్ని అంశాలను డీఎంఅండ్‌వో దృష్టికి వైద్య సిబ్బంది తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అమరేశ్వరరెడ్డి, స్టాఫ్ నర్సు అమీర్ ఖాజా అహ్మద్, వైద్య సిబ్బంది చిన్న అంజమ్మ, సుజిత, శంకర్ నాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పల్నాడు జిల్లా డీ ఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రవి

పోలింగ్ బూత్‌లలో సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా

ఎస్ఐ వెంకట నారాయణరెడ్డి



రెంటచింతల: మే 13 న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రతి పోలింగ్ బూత్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఎస్ఐ కె. వెంకట నారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ జరిగేరోజు పోలింగ్ స్టేషన్ నుంచి 100 మీటర్లు వరకు ఇళ్లలలో బయట వ్యక్తులు (ఆ కుటుంబానికి సంబంధం లేని వ్యక్తులు) ఉండకూడదన్నారు. పోలింగ్ కేంద్రాల నుంచి 300 మీటర్ల పరిధిలో వివిధ పనుల నిమిత్తం తెచ్చుకున్న రాళ్లు, ఇనుప చువ్వలు, కర్రలు, ఇటుకలు వంటి వస్తువులను వెంటనే వాటికి సంబంధించి వ్యక్తులు తొలిగించాలన్నారు. గ్రామాలలో మద్యం, నగదు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తున్నా వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా భారీ సంఖ్యలో సెంట్రల్ ఫోర్స్ వచ్చారన్నారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడినా, చిన్న చిన్న విషయాలకు ఘర్షణ పడినా తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సివస్తుందని హెచ్చరించారు. ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో ఎవరైనా ప్రయత్నించినా వెంటనే 9440900883 సెల్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ వెంకట నారాయణ రెడ్డి కోరారు.

మల్లవరం గ్రామాన్ని సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

రెంటచింతల: మండలంలోని మల్లవరం గ్రామాన్ని ఎన్నికల పరిశీలకులు బూరె సర్వేశ్వర్ నరేంద్ర, మాచర్ల నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జేసీ ఎ. శ్యాంప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోం ఓటింగ్ వినియోగించుకునే వారిపై ఎవరైనా ఒత్తిడి తెస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండలంలోని 11 గ్రామాల్లో మొత్తం 81 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారన్నారు. కొన్ని కారణాల వల్ల బుధవారం హోం ఓటింగ్‌లో ఓటు వేయలేని వారికి గురువారం ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో పలువురు చేరిక

పిడుగురాళ్ల: టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి సోదరుడు కాసు అభిరామ్ సమక్షంలో 25 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. బంకాల గోపి, బంకాల శివ, మాచర్ల యేసోబు, కె. బుజ్జి, ఎస్. మణి, చౌటపల్లి వజ్రయ్య, సీహెచ్ మరియబాబు, జి. మహేష్, టి. శాంసోను, ఆకాష్, మీసాల నవీన్, మీసాల యేసయ్య, బాసిపోగు చిన్న, మీసాల ప్రభాకర్, ఎం. సామేలు, వెంకటేశ్వర్లు, బ్రాడేష్, అశోక్, కొండలు, లాజర్, మీసాల మరియదాసు, ఎస్కే సమీర్‌తోపాటు పలువురు చేరారు.